# ట్రూ న్యూస్

తెలుగు దిన పత్రిక

Telangana Hyderabad | Volume:01 Issue: 108 | Thursday JUNE - 25 2026 | page's: 6 | Rs:4/-

తెలంగాణ హైదరాబాద్ | సంపుటి:01 సంచిక: 108 | గురువారం 25-06-2026 | పేజీలు : 6 | వెల.రూ. 4.00


# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

### సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు





జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. పేజి 2లో ▶

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

- కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
- జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
- సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు.



# కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

- పవన్ కళ్యాణ్ లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారు
- అబద్దాలు ఆడడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారింది
- లడ్డూ ప్రసాదం విషయంలో ఘాతుకాలు చేశారు
- విధ్వంసమే విజన్.. ఫేక్ ప్రచారమే విధానం
- ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది కూటమి ప్రభుత్వమే

పత్తికొండ, జూన్ 24 : కన్నార్పకుండా అబద్దాలు ఆడడం, కుల చిచ్చు రాజేసి రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపై ఆయన మాట్లాడారు.

పేజి 2లో ▶

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

- దుష్ప్రచారాన్ని నమ్మవద్దు
- నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని
- ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేయలేదు
- టీటీడీ భజన మందిరాల నిధులకు నిబంధనలు ఉన్నాయి
- మనోభావాలు దెబ్బతింటే మన్నించమని కోరుతున్నాను




2లో

# అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

- సమాజంలో మార్పు కోసమే విద్యాశాఖ ఎంపిక
- సంస్కరణలు పూర్తి, బోధనపైనే టీచర్లు శ్రద్ధ పెట్టాలి
- సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా చెప్పొచ్చు
- వచ్చేనెలలో పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు
- పిల్లలు బాగా చదవకపోతే నాకు మైనస్ మార్కులు



2లో

# రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



2లో

# ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.

పేజి 2లో ▶




# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్లు పూర్తి
- డయల్ యువర్ ఎమ్మెల్యే ద్వారా ప్రజలతో మంత్రి సంభాషణ
- డిసెంబర్ నాటికి మరో 4 లక్షల ఇళ్ల నిర్మాణంపై దృష్టి
- నూజివీడు ట్రాఫిక్ సమస్యకు రింగ్ రోడ్డు పరిష్కారం
- ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలను సహించేది లేదు

2లో

# రైతుబంధు విషయంలో మరోసారి దగా

- కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి




2లో

# సంపాదకీయం

## బీజేపీని జయించగల భావజాలమేదీ?

'కాంగ్రెస్ పరాన్నజీవి, ఇతర పార్టీలపై ఆధారపడి అది మనుగడ సాగిస్తోంది. అవసరం తీరిపోగానే వాటిని వదుల్చుకుంటుంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్ది రోజుల క్రితం వ్యాఖ్యానించారు. తమిళనాడులో డీఎంకేను వదిలిపెట్టి సినీనటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ చేతులు కలపడాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారు. అయితే గత కొద్ది రోజులుగా సంభవిస్తోన్న పరిణామాలను చూసిన తర్వాత 2029 ఎన్నికల నాటికి ఇండియా కూటమిలో ఎన్ని పార్టీలు ఉంటాయో, మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్‌లో ఎన్ని పార్టీలు ఉంటాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పలు ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షలో పడ్డాయి. అవి తమ దారి ఏదో తేల్చుకోవల్సివుంది. అయితే అందుకు వాటికి ఎక్కువ సమయం లేదు.

ఈ నేపథ్యంలో.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య ముఖాముఖి పోటీ ఉంటుందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రాంతీయ పార్టీలు చీలిపోవడం, బీజేపీతో అవి చేతులు కలపడం గురించి కాంగ్రెస్ పెద్దగా కలవరపడుతున్నట్లు కనిపించడం లేదు. నిజానికి చాలా ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ రాజకీయ స్థలాన్ని ఆక్రమించినవే. పార్లమెంటు ఉభయ సభల్లో తన సంఖ్యా బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ యుద్ధ ప్రాతిపదికన అమలు పరుస్తున్న వ్యూహాలను కూడా కాంగ్రెస్ అంత తీవ్రంగా పరిగణించడం లేదు. 2029 నాటికి బీజేపీతో ముఖాముఖి తలపడాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు కనపడుతోంది. ముఖ్యంగా దేశంలో యువతను తమవైపు ఎలా సమీకరించాలా అన్న ఆలోచనే కాంగ్రెస్‌లో కనపడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిశ్చితంగా ఒక అజెండా ప్రకారం పనిచేస్తున్నట్లు కనపడదు. కులగణన, సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై నిన్నటి వరకూ దృష్టి సారించిన కాంగ్రెస్ ఇప్పుడు యువతలో పెరుగుతున్న ఆందోళనను గమనించి వారిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. రాజస్థాన్‌లోని కోటలో 'ఛాత్రోంకీ గూంజ్' పేరిట భారీ ర్యాలీని ఏర్పాటు చేసింది. ఆ ర్యాలీలో వేలాది యువతీ యువకులను ఉద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించారు. కాక్రోచ్ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రాబల్యం కూడా యువతను ఆకట్టుకునేందుకై రాహుల్‌గాంధీ దృఢసంకల్పంతో పూనుకోవడానికి కారణం కావచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో మహిళలు, యువత, ముఖ్యంగా తొలిసారి నమోదు చేసుకున్న ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపారని అనేక అధ్యయనాలు తెలిపాయి. 2029 నాటికి ఈ పరిస్థితి మారుతుందా? యువతలో, మహిళల్లో కాంగ్రెస్ కోల్పోయిన పట్టు తిరిగి సాధించగలుగుతుందా? ఇది ఆ పార్టీ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైనది.

అయితే లోక్‌సభలో, రాజ్యసభలో సీట్లు పెంచుకోవడానికి, అనేక పార్టీలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలను తేలికగా కొట్టి పారేయడానికి వీలులేదు. ఆరెస్సెస్ నేత ఒకరు చెప్పినదాని ప్రకారం, బీజేపీకి హిందూత్వ అజెండా అత్యంత ప్రధానమైనది. 2029లో మళ్లీ గెలవడమే కాకుండా మరికొన్ని దశాబ్దాలపాటు అధికారంలో ఉన్నప్పుడే ఆ అజెండాను నెరవేర్చుకునేందుకు ఆస్కారం ఉంటుంది.

## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

మొదటి పేజీ తరువాయి

రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.

కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలనపై, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలపై ఆయన పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను పక్కనబెట్టేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో స్కామ్‌లు తప్ప స్కీమ్‌లు లేవని విమర్శిస్తూ.. ముఖ్యంగా 'కుసుమ్' పథకంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కొందరు పెద్దల పేర్లు వినపడుతున్నాయని, దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై స్పందిస్తూ.. పీసీసీ చీఫ్ పదవికి ఎసరు పెడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ చేస్తున్న ప్రచారాన్ని జగదీష్ రెడ్డి తిప్పికొట్టారు. నిజానికి మెట్రో విషయంలో బీజేపీ , 'హైబ్రిడ్ కాంగ్రెస్' ఒక్కటయ్యాయనే విషయం స్పష్టంగా తేలిపోయిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీతో జట్టు కట్టారని విమర్శించారు. చంద్రబాబు, మోదీ ఆలోచనల నుండి పుట్టిన ఒక క్రాస్ బ్రీడ్, హైబ్రిడ్ సీఎం ప్రస్తుతం రాష్ట్ర పాలన సాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, జాతీయ బ్యాంకులను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేయబట్టే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఇతర కేంద్ర మంత్రులతో రేవంత్‌కు సమావేశాలు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పీఏ లాగా పని చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలకు ప్రభుత్వం ఎందుకు అంతలా భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడంపై జగదీష్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడైనా తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇందులో కొత్తగా ఆఫీస్ పెట్టడం

## అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

మొదటి పేజీ తరువాయి

**మోపిదేవి, జూన్ 24:**
సమాజంలో మార్పు తెచ్చేందుకే తాను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నానని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగం దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు భవనాలను ఆయన ప్రారంభించారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు.

**బోధనపైనే శ్రద్ధ**
గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశామని, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, అభ్యసనా ఫలితాల మెరుగుదలపై టీచర్లు దృష్టి పెట్టాలన్నారు. రోజువారీ విధినిర్వహణలో సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా నేరుగా తనకు తెలపవచ్చన్నారు. వచ్చేనెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు నిర్వహిస్తామని తెలిపారు.

**భవిష్యత్తు మీపైనే**
విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రి తనకు మంచి మార్కులు వేస్తారని, చదవకపోతే మైనస్ మార్కులు వేస్తారని, తన భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని మంత్రి చమత్కరించారు. దాతల సహకారంతో అద్భుత భవనాలు వచ్చాయని, విద్యార్థులు కష్టపడి చదివి పాస్ పర్సంటేజి పెంచాలన్నారు. త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తామని, వెనుకబడిన పిల్లల కోసం కంటెంట్ వీడియోలు, బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ఇస్తామని తెలిపారు.

**దాతలకు సత్కారం**
పాఠశాల నిర్మాణానికి సహకరించిన భ్రమరాంబిక ప్రాసెసింగ్ కంపెనీ చైర్మన్ కామరాజుగడ్డ బాల వెంకట సత్య ప్రసాద్ తో పాటు పలువురు దాతలను మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ డీకే బాలాజి, ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 24 :**
రాష్ట్రంలో నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఆయన నూజివీడు నియోజకవర్గ ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల సమస్యలను ఓర్పుగా ఆలకిస్తూ, వాటి పరిష్కారానికి అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.

**గృహ నిర్మాణ ప్రగతి**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల ఇళ్ల దరఖాస్తుల్లో ఇప్పటికే 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలోనే ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

**నూజివీడు అభివృద్ధి**
నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. మామిడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శిస్తూ, ప్రస్తుత లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.

**ప్రశాంత వాతావరణం**
నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మంత్రి హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవుల భర్తీని పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నపాటి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుతామని పేర్కొన్నారు.

## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

మొదటి పేజీ తరువాయి



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గొడ్డలి పార్టీ నేతలు పనిగట్టుకుని కుట్రలు పన్నుతున్నారని, ప్రతి ఘటనకూ కులం రంగు పూసి విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

**దేవాలయాల పవిత్రత**
తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా గత ప్రభుత్వంలోని పాలకమండలి కల్తీ నెయ్యిని వాడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. లడ్డూ ప్రసాదం విషయంలో గత పాలనలో చేసిన ఘాతుకాలు బయటపడ్డాయని, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**ఉద్యోగులకు మేలు**
గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా డీఎస్సీ నియామకాలపై బురద చల్లుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తమ ప్రభుత్వం హామీ ఇవ్వకున్నా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్ కు తీసుకువచ్చిందని, దీనివల్ల ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గొడ్డలి పార్టీ యువకులను చెడు మార్గం పట్టించి రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని విమర్శించారు.

**ప్రాజెక్టుల నిర్మాణం**
రాయలసీమకు ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది ప్రజా ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కనీసం ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేయించలేని వారు ఇరిగేషన్ లిఫ్ట్ ల గురించి మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోందని, కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు.

## సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూన్ 24 :**
సాయిబాబా ఆలయాల విషయంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి, సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తాను ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




**వ్యక్తిగత భక్తి**
తాను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడినని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం పూజా మందిరంలో వివిధ దేవతామూర్తులతో పాటు గురుపీఠంపై కొలువై ఉన్న షిర్డీ సాయిబాబా స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాతే దినచర్యను ప్రారంభిస్తానని చెప్పారు. సాయిబాబా పట్ల తనకు అత్యంత గౌరవం, భక్తి ఉన్నాయని, తన వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే హృదయపూర్వకంగా మన్నించమని కోరారు.

**ప్రభుత్వ విధానం**
రాష్ట్ర ప్రభుత్వం గానీ, దేవాదాయ శాఖ గానీ, తిరుమల తిరుపతి దేవస్థానాలు గానీ ఎవరిపైనా వివక్ష చూపడం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం తమకు లేదన్నారు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉందని, ఆ విశ్వాసాన్ని తాము పూర్తిగా గౌరవిస్తామని తెలిపారు. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్నారు.

**ట్రస్టు నిబంధనలు**
టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5,000 భజన మందిరాలు నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉందని మంత్రి తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం మరియు గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనల ప్రకారమే జరుగుతోందని, సాయిబాబా ఆలయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వకపోవడం అంటే వారిని అవమానించడం కాదని తెలిపారు.

## తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.



# అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

**- బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి**
**- ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రస్తుత పాస్ పోర్టు సైజ్ ఫోటో కూడా బీఎల్ఓలకు అందించాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.
ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడించారు.జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది ఇంకా మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు.ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా జూలై 31వ తేదీలోగా అందజేసి.. రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఫారాలు నింపడంలో సహాయం అందించాలని ఆదేశించారు. ఫారాలతో పాటు ఎలాంటి గుర్తింపు కార్డుల జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, గుర్తింపు కార్డు వివరాలు బీ ఎల్ ఓ లకు ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ 31వ తేదీ జూలై రోజున పబ్లిష్ అవుతుందని తెలిపారు.ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు జశీవతీ.వఎఱ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి.. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి.. తమ వివరాలు, ఫారాలు అందించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**- నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించాలి**
**- ఇప్పటివరకు 2984 ఇండ్ల నిర్మాణాలు పూర్తి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష**





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హౌసింగ్ పీడీ, డీఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,823 ముగ్గు పోశామని, 5,054 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,406 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,091 స్లాబ్ లెవెల్ లో, 2,984 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు.ప్రతి ఎంపీడీఓ రోజూ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, తమ మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి.. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా..ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎపటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు, అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డులలో నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారీగా భూ వివరాల ధృవీకరణ తదితర అంశాలను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితర అంశాలను పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండేలా చూడాలని అన్నారు. సమీక్షలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి. కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జోగాపూర్ వాసికి బ్రెయిన్ స్ట్రోక్.. ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యుల వేడుకోలు



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోని ఐసియు (×జఖ) విభాగంలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా శస్త్రచికిత్సలు, నిరంతర వైద్య సహాయం అందించాల్సి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులు తమ శక్తికి మించి ఖర్చు చేశారు. ఒక సాధారణ కుటుంబం కావడంతో, రాబోయే వైద్య ఖర్చులు మరియు హాస్పిటల్ బిల్లుల భారాన్ని మోయడం వారి వల్ల కావడం లేదు. దాతలు, మానవతావాదులు స్పందించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి, ఒక ప్రాణాన్ని కాపాడాలని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన వారు 9440286864 నెంబర్‌కు ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవ ్రఖుఎ) ద్వారా మొహమ్మద్ నజీర్ పేరిట ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కోరుతున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ

**- రాజన్న సిరిసిల్లలో 57 టీచర్, 181 ఆయా పోస్టులు ఖాళీ**



ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో అత్యధికంగా 70 టీచర్, 352 ఆయా పోస్టులు ఖాళీగా ఉండగా, పెద్దపల్లి జిల్లాలో 56 టీచర్, 252 ఆయా పోస్టులు, కరీంనగర్ జిల్లాలో 56 టీచర్, 230 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు సైతం భారీగా పోస్టులను కేటాయించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 57 అంగన్‌వాడీ టీచర్ పోస్టులతో పాటు, 181 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. స్థానిక నిరుద్యోగ మహిళలకు ఇదొక చక్కని అవకాశంగా మారనుంది. అర్హులైన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## ఓడిపోయిన ఫ్రస్టేషన్లో మతి భ్రమించి మాట్లాడుతున్న మైనంపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మట రాజు మైనంపల్లి హనుమంతరావు మల్కాజ్గిరి లో చిత్తుచిత్తుగా..! ఓడిపోయినటువంటి నీవు కేటీఆర్ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావ్.! నీ భాషలో చెప్పాలంటే మల్కాజ్గిరి లో ఒక్క సీటు ఇస్తే నీవు ఐదు సంవత్సరాలు తిరుగుతున్నావు గిది మా అన్న సత్తా. గుర్తుపెట్టుకో..! మల్కాజ్గిరి లో ఎవరు ఎవరి తోలు తీసిరో ప్రజలను అడిగి తెలుసుకో హనుమంతురావు దళితులకు మూడెకరాల భూమి ఉన్న కాడ భూమి ఇచ్చిన ఘనత కెసిఆర్ ది పూటకో పార్టీలు మారే నువ్వు నీతులు మాట్లాడుతున్నావా..! మీ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ ఊసే లేకపోయే దళిత బంధ్ జాడే లేకపోయే 6 గ్యారంటీల ముచ్చటనే లేకపోయే ప్రజలను నమ్మించి మోసపూరితమైన మాటలు చెప్పిన మీరు ఇంకా నీతులు చెప్తున్నారా ఇప్పుడు అధికారంలో మీ ప్రభుత్వమే ఉన్నది కదా.! ఫోన్ టాపింగ్ ఆరోపణ..!కాళేశ్వరం ఆరోపణ ఇప్పటివరకు ఏది కూడా నిరూపించలేక పోయినారు కదా అసత్య ప్రచారాలు మానుకో త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారు

# ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల సహకారం

- ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం
- హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్



గన్నేరువరం మండల కేంద్రంలో రంగన్నవేణి కవిత ఐలయ్యలకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమానికి గన్నేరువరం సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు సునిల్ హాజరై భూమి పూజ చేశారు. అనంతరం బొడ్డు సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంత ఇంటి కలలను సహకారం చేసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి కవిత ఐలయ్య దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, వార్డు మెంబర్లు రంగన్నవేణి సతీష్, బోయిని కుమార్, వెదిరే విజేందర్, దేశరాజ్ అనిల్,న్యాత జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో

- అమర్నాథ్ యాత్ర అన్న ప్రసాద సామాగ్రి పంపిణీ దుబ్బాక.



సిద్ధిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ. బాలాజీ దేవాలయ కమిటీ దుబ్బాక ఓం నమో వేంకటేశాయ ఓం నమఃశివాయ అమర్నాథ్ అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అమర్నాథ్ యాత్ర అన్న ప్రసాద సామాగ్రి పంపిణీ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన దుబ్బాక బాలాజీ దేవాలయంలో ఉదయం 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన తర్వాత అమర్నాథ్ యాత్రికుల సేవార్థం పంపించబడే అన్న ప్రసాద సామాగ్రి లారీ కి ప్రత్యేక పూజలు జరిపించి జెండా ఊపి పంపించడం జరిగింది. ఇట్టి గొప్ప అవకాశం మా దుబ్బాక ప్రాంత ప్రజలకు దొరకడం మన అదృష్టం ఇట్టి సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కన్నారు ఇదే మా ఆహ్వానంగా భావించి సతీసమేతంగా భక్తులందరూ పెద్దఎత్తున వచ్చి ప్రసాద రథాన్ని ప్రారంభించడం జరిగింది శ్రీ బాలాజీ దేవాలయం ఆలయ కమిటీ దుబ్బాక

# మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- ప్రిన్సిపాల్ నీలకంఠం రాంబాబు
- ముస్త్యాలలో (సిద్ధిపేట) అవగాహన కార్యక్రమం.




అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా ముస్త్యాల--(సిద్ధిపేట) పాఠశాలలో చేర్యాల మండలం పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నీలకంఠం రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల వంటి దురలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల పట్ల గౌరవం మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.చేర్యాల మండలం పోలీసు సిబ్బంది మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే నాంజు ఎముఎం, నూాబౌఖ జ్జు ాూజుాజూ, ఐఋఖ్రీ-100 సేవల గురించి వివరించి, అవసరమైన సందర్భాల్లో వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో చేర్యాల మండలం పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ నీలకంఠం రాంబాబు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ గోశాలలో రైతులకు కోడెల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- 100 మంది రైతులకు కోడెల అందజేత
- వ్యవసాయానికే కోడెలను ఉపయోగించాలి.. దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు





వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలలో బుధవారం రైతులకు కోడెల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి ఆయన రైతులకు కోడెలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన నిజ కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోడె మొక్కులు చెల్లించే విశిష్టమైన సంస్కృతి ఒక్క వేములవాడ రాజన్న సన్నిధిలోనే ఉందని ఆయన కొనియాడారు. గోశాలలో ఉన్న కోడెల కోసం ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులను గుర్తించి, నేడు 100 మందికి వీటిని అందజేశామని చెప్పారు. భవిష్యత్తులో ఇతర జిల్లాల రైతులకు కూడా కోడెలను పంపిణీ చేస్తామని వెల్లడించారు.రైతులు తమకు అందిన కోడెలను కేవలం వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించాలని, వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఒకవేళ ఎవరైనా ఈ కోడెలను దుర్వినియోగం చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల అభివృద్ధి కోసం మద్రిపల్లిలో 40 ఎకరాల భూమిని కేటాయించామని, త్వరలోనే అక్కడ అధునాతన పద్ధతిలో సరికొత్త గోశాల నిర్మాణం చేపడతామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మత్తుమందు ఇచ్చి గొంతు నులిమేసి..అమ్మమ్మను చంపేసిన మనవడు డబ్బు, నగల కోసం స్నేహితుడితో కలిసి ఘాతుకం మెదక్ జిల్లా రామాయంపేటలో ఘటన నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు



జల్సాలకు అలవాటు పడిన ఓ మనవడు.. తనని ఎంతో ప్రేమగా చూసుకునే అమ్మమ్మను డబ్బు, నగలకోసం హత్య చేశాడు. వృద్ధురాలిది సహజ మరణమని భావించిన కుటుంబసభ్యులు అంత్యక్రియలు పూర్తి చేయగా... పోలీసు విచారణతో హత్యోదంతం వెలుగు చూసింది. మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగిన ఈ ఘటనలో దోమకొండ సాయమ్మ(65)హత్యకు గురైంది.రామాయంపేటకు చెందిన సాయ మ్మ కుమారుడి కుటుంబం పక్కనే మరో ఇంట్లో నివాసముంటోంది. అయితే, ఆమె చిన్న కుమార్తె కుమారుడు విశాల్ అంటే సాయమ్మకు ఎంతో ప్రేమ. హైదరాబాద్‌లో ఉంటున్న విశాల్ తరచూ అమ్మమ్మ దగ్గరకు వచ్చి డబ్బులు తీసుకునేవాడు. జల్సాలకు అలవాటుపడిన విశాల్..అమ్మమ్మ వద్ద ఉన్న బంగారు నగలు, నగదును కాజేయాలని అనుకున్నాడు. ప్రశాంత్ అనే స్నేహితుడితో కలిసి ఈ నెల 18న సాయమ్మతో మత్తు మందు కలిపిన మద్యాన్ని తాగించి స్పృహతప్పేలా చేశారు. ఆపై, గొంతునులిమి హతమార్చి.. ఆమె మెడలోని 4తులాల బంగారు కమ్మలు, ఉంగరం, రూ.10,000 లు దోచుకుని పరారయ్యారు.మరుసటి రోజు గమనించిన కుటుంబసభ్య లు.. వయసురీత్యా గుండెపోటుతోనే చనిపోయి ఉంటుందని భావించి అంత్యక్రియలు పూర్తి చేశారు. కానీ,సాయమ్మ మరణంపై అనుమానం ఉందంటూ ఆమె కుమారుడు శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. విశాల్, ప్రశాంత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

6

# ఎస్ ఐ ఆర్ రివిజన్ పై అందరూ సహకరించాలి

- సహాయ ఎన్నికల నమోదు అధికారి తహసిల్దార్ ఆదేశం

ఇందుమూలంగా సమస్త మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా,భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటరు జాబితాలో చేర్చుటకు మరియు అనర్హుల పేర్లను తొలగించుటకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) -- 2026 కార్యక్రమాన్ని నిర్వహించబడును ఈ కార్యక్రమంలో భాగంగా తేది 25-06-2026 నుండి 26-07-2026 వరకు బి.ఎల్.ఓలు (దీూం) ఇంటింటికి వచ్చి ఎన్యూమరేషన్ ఫారములను పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను నమోదు చేయుటలో సహాయం చేసి, నింపిన ఫారములను సేకరిస్తారు.బి ఎల్ ఓ మీ యొక్క ఓటర్ ఇంటిని సందర్శించినప్పుడు ఓటర్ 1 కలరు (పాస్ పోర్ట్ సైజ్) ఫోటో,ఆధార్ కార్డు ( ఆప్షనల్) ఫోన్ నంబర్, మీ తల్లిదండ్రుల మరియు మీ భాగస్వామి యొక్క వివరాలు 2002 ఓటర్ లిస్టు క్రమము వివరాలు తెలుపవలెను.అందువలన మండల ప్రజలందరూ ఈ సర్వే కార్యక్రమంలో పూర్తిగా సహకరించి, సరైన వివరాలను అందించి కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది

# బొప్పాపూర్‌లో ప్రాథమిక పాఠశాల నూతన భవనాల ప్రారంభోత్సవం



సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. వేద పండితుల పూజల నడుమ గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ కృష్ణారి రిబ్బన్ కట్ చేసి వీటిని ప్రారంభించారు. గతంలో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద రెండేళ్ల క్రితం వీటిని నిర్మించారు. హెచ్ఎం సయ్యద్ సాదియా, ఉపాధ్యాయుడు తాళ్ల తిరుపతి, పాలకవర్గం కృషి, ఎంఈఓ సహకారంతో ఈ భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడానికి కృషి చేస్తామన్నారు. రూ. 3 లక్షల వ్యయంతో స్కూల్లో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేశామని, విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులతో పాస్ అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మహమ్మద్ లాలా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంపల్లిగుట్ట ఆలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన శ్రీ నాంపల్లి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ పరిసరాలు, గుట్టపైకి వెళ్లే మార్గాలు, భక్తులు సంచరించే ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచారు. భక్తులకు పరిశుభ్రమైన,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆస్తులపై ఏసీబీ దాడులు నిర్వహించాలి

**- ప్రతాప్ రెడ్డి అతని సోదరుడు మల్లారెడ్డి ఇద్దరు అవినీతిపరులే**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

అక్రమాలు చేసే దాంట్లో అధికారులను బదిలీ చేసే దాంట్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆయన సోదరుడు నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ కొమ్మూరి మల్లారెడ్డి పాత్రధారులేనని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ పట్టణ విస్తృతస్థాయి సమావేశం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ కొమ్మూరి మల్లారెడ్డి పై అవినీతి నిరోధక శాఖ మంగళవారం పది చోట్ల దాడులు నిర్వహించడంతో కోట్లాది రూపాయలు బయటపడడంలో కొమ్మూరి మల్లారెడ్డి సోదరుడు మాజీ



ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి అవినీతి సొమ్ములో వాటా ఉందన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆస్తులపై కూడా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తే మల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి కి కలిసి 400 ఎకరాల భూములు చేర్యాల ప్రాంతంలో బయటకు వస్తాయని అధికారులు వీరిపై దృష్టి సారించాలన్నారు. చేర్యాల, జనగామ ప్రాంతంలో ప్రభుత్వ ఉన్నతాధికారులను బదిలీ చేసే దాంట్లో లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమదేనంటూ పనులను ప్రతాపరెడ్డి ద్వారా వాటాలు మాట్లాడుకుని అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి కోట్లకు పడగలెత్తారని విమర్శించారు.చేర్యాల ప్రాంతంలో ప్రభుత్వ భూములను సైతం అన్నదమ్ములకు ఉందని ఉదాహరణకు చేర్యాల శివారులో 1030 లో సర్వే నంబర్ లో 7 ఎకరాల ఒక గుంట భూమి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కొమ్మూరి మల్లారెడ్డి పేరుకే ఉద్యోగం చేస్తూ హాజరు పట్టికలో సంతకాలు చేసి ఆ సమయాన్ని సోదరుడు ప్రతాపరెడ్డి తో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసింది నిజం కాదా అని అన్నారు. ప్రతాప్ రెడ్డి అక్రమాలు, అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏసీబీకి, ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేస్తామని తెలిపారు. వీరి అవినీతి పై ప్రజలను ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, నాయకులు పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ఆముదాల నర్సిరెడ్డి, ఎర్రబోస్ అశోక్, బోయిని మల్లేశం,రాళ్లబండి చందు, బియ్య సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంగా మారిన గజ్వేల్. సిపిఐ పార్టీ ఉమ్మడిజిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానంద రెడ్డి

ప్రస్తుతము మన గజ్వేల్ మున్సిపల్ లో బి ఆర్ఎస్ అధికారంలో ఉంది రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది దేశంలో బీజేపీ అధికారం ఉంది గజ్వేల్ లో అందరూ అధికారంలో ఉన్నారు. కాబట్టి ఎవరిని ఎవరు తిట్టుకోకుండా అందరూ అవకాశం ఉన్న మేరకు అవినీతికి పాల్పడుతున్నారుస్థాయిని అడ్డం పెట్టుకొని నియోజకవర్గ పరువు తీసే పద్ధతిలో అవినీతికి పాల్పడడం దానికి ఆయా పార్టీల నాయకత్వాలు కార్యకర్తలను కాపాడుకునే క్రమంలో మద్దతు ఇవ్వడం చాలా బాధాకరం ఈమధ్య ప్రాధాన మరో పత్రికలో కూడా గజ్వేల్ లో జరుగుతున్న అవినీతి గురించి వార్త వచ్చినప్పటికీ ఏ ఒక్క నాయకులు ఖండించక పోవడం చూస్తే ఆ వార్తలో పూర్తిగా వాస్తవం ఉన్నట్లుగా భావించాలి ముఖ్యంగా గజ్వేల్ పట్టణంలో మున్సిపాలిటీ బి ఆర్ఎస్ అధికారంలో ఉంది కాబట్టి గజ్వేల్ మున్సిపల్ పరిధి ఆ పార్టీ నాయకత్వమే కంట్రోల్ చేయవలసి ఉంటుంది. మున్సిపల్ కమిషనర్ ఉన్నారు. అయినప్పటికిని అవినీతికి అంతం లేకుండా జరుగుతుంది అంటే దీన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు నిన్న ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ గ్రామంలో గతంలో జెడ్పిటిసి గా పనిచేసిన రాములు అనే వ్యక్తి తనను ఒక కౌన్సిలర్ డబ్బులు అడిగినట్లు ఇవ్వకపోవడంతో మున్సిపల్ అధికారులు తన ఇల్లు కూల్చినట్లు ఆరోపణ చేస్తూ బాధ్యతగల నాయకత్వాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు నేను పూర్తి విచారణలో అర్థం చేసుకున్నాను గతమంతా గౌరవ జెడ్పిటిసి రాములు తను ఈ గ్రామాల తరలింపు సందర్భం మొదలుకొని చివరి వరకు ఎన్ని అక్రమాలకు పాల్పడ్డాడో ఆ గ్రామాల ప్రజలు చెప్పుచున్నారు ఈ విషయం గుర్తించని ఆ గ్రామాల్లో కూడా మంచి పేరున్న బి ఆర్ఎస్ నాయకత్వానికిరాములు కనుకూలంగా లేక పోవడం చాలా బాధాకరం అలాగే ఒక కాంగ్రెస్ కౌన్సిలర్ డబ్బులు అడిగినట్లు చేసిన ఆరోపణలు కూడా ఆ కౌన్సిలర్ కూడా ఖండించకపోవడం అలాగే మున్సిపల్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ వ్యక్తి చైర్మన్ గా ఉండడం ఈ పరిస్థితిలో మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణం అని భవనాన్ని కూల్చే ధైర్యం చేస్తాడని భావించడానికి వీలు లేదు మున్సిపల్ కమిషనర్ చైర్మన్




కు తెలవ కుండా ఇట్లాంటి నిర్ణయం తీసుకుంటే పార్టీ అధికార పార్టీ పరిస్థితి ఎంత చులకన అవుతుందో ఆలోచించాలి ఇవాళ గజ్వేల్ లో ప్రజలకు చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది గజ్వేల్ లో యువత మహిళలు అధికారంలో ఉంటే అవినీతి తగ్గించి అభివృద్ధి జరుగుతుంది. గజ్వేల్ ప్రాంతప్రజల నుంచి అక్రమ మట్టి ఇసుక అలాగే రోడ్డు స్థలాలు వక్స్ బోర్డు భూములు ఇతర ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడుతూ అక్రమ సంపాదన చేస్తున్న వారిని గజ్వేల్ ప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు నిలదీయాలని కోరుచున్నాను.

# మహిళా సంక్షేమం , ఆర్థిక వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ..**
**- పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ వార్డు కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మెన్, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్ నార్నె




శ్రీనివాస్ రావు తో కలిసి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ద్వాక్రా మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమం మరియు ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ చీరల పథకం ద్వారా పేద మహిళలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యమని అన్నారు. మహిళలే సమాజానికి వెన్నెముక అని, ప్రతి మహిళకు గౌరవం, రక్షణ, అభివృద్ధి కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కే రాంచందర్, సీఎంసీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, కమ్యూనిటీ ఆర్గానిజర్ శ్రీకాంత్, రమా, పద్మ, వెంకట్ రావు, గఫుర్, వార్డు మెంబెర్స్ శ్రీకళా, కవిత, పర్వీన్ బేగం మరియు ద్వాక్రా మహిళా సంఘ అధ్యక్షురాళ్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 81 అమలు చేయాలి - వీఆర్ఏ వారసుల నిరసన..





**- వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలి..**
**- ఉద్యోగ భద్రత లేక వీఆర్ఏ గణేష్ మృతి - ప్రభుత్వం స్పందించాలని డిమాండ్..**
**- గణేష్ భార్యకు ఉద్యోగం - కుటుంబానికి ఆర్థిక సాయం ఇవ్వాలి..**
**- వీఆర్ఏ వారసుల సంఘం నాయకులు..**

61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.81 ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏ వారసుల సంఘం నిరసనకు దిగింది. జీవో అమలులోకి వచ్చి మూడేళ్లు గడిచినా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని ఆరోపిస్తూ ఐఓసీ సమీకృత కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వీఆర్ఏ వారసుల సంఘం ప్రతినిధులు ఐఓసీ సమీకృత కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయంలోని డీఏవోకు వినతిపత్రం అందజేసి, పెండింగ్లో ఉన్న అన్ని వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వీఆర్ఏ వారసుల సంఘం నాయకులు మాట్లాడుతూ జీవో నెం.81 అమలులో భాగంగా అర్హులైన వారసులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి జాలిగామ గ్రామానికి చెందిన వీఆర్ఏ వారసుడు కోరమైన గణేష్ (27) మృతి చెందినట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. గణేష్ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. మృతి చెందిన గణేష్ కుటుంబాన్ని పరామర్శించి సంఘం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. గణేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీనివాస్, బిక్షపతి, కృష్ణ, సుందర్, పెంటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికకంగా మరణించిన మాజీ కౌన్సిలర్ సి.హెచ్. సత్యనారాయణ

**- నివాళులు అర్పించిన జనసేన నాయకులు : ప్రేమకుమార్**





ఆకస్మిక మరణించిన మాజీ కౌన్సిలర్ సి.హెచ్. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని , మనోధైర్యాని కలిగించిన కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు మరియు చేరికల పర్యవేక్షణ కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఈ కార్యక్రమంలో ముమ్మారెడ్డి తో పాటు కూకట్పల్లి జనసేన నాయకులు కొల్లా శంకర్,మండలి అనిల్ , మోతీ నగర్ జనసేన నాయకులు బడే విశ్వేశ్వర రావు, ప్రభు చైతన్య ఆరేటి ,నల్లం పని రాజా,వలివేటి సురేష్ మరియు కాగితాల వెంకటేశ్వరరావు పాల్గొని సి.హెచ్.సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# జననేత జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదానశిబిరం,ఫ్రీ మెడికల్ క్యాంపు..





టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ తనయుడు యువ నాయకులు యూత్ అడ్వైజర్ వైభవ్ కృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం తపిస్తూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేత జగదీశ్వర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ రామ్మోహన్ రావు,రాగం మల్లిఖార్జున యాదవ్, సఫారి సత్యనారాయణ, దొడ్డసాంబశివరావు, నడిమింటీ కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్ ,బాలరాజ్ ముదిరాజ్ ,శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,అమరేందర్ రెడ్డి,మూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ ,రవికుమార్ గౌడ్,బాబు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్,గిరి బాబు,అమరేందర్ రెడ్డి,శివ ,యాదగిరి,రమేష్ యాదవ్,భరత్,సాయి కృష్ణ, కామినేని వాసు, ఆర్ బి ఆర్ నరసింహ, మన్నే విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కె రాంబాబు, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం సారథి ఫౌండేషన్

**- చేబర్తి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం**
**- సారథి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ**



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింహులు అన్నారు, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు. సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు,బలపాలు,బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల నిర్వహిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు, విద్య ద్వారానే అన్ని సాధ్యమవుతాయని, విద్యార్థినీ విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దడం మా బాధ్యత అని, పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం, దాతల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, హై స్కూల్ హెచ్ఎం శంకర్ రెడ్డి,ఏ ఏ పి ఎస్ చైర్మన్ అఖిల, టీచర్ శ్రీధర్,కమలాకర్ రెడ్డి, ఉమారాణి, జ్యోతి,రాణి, విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ్ కంటే రూపాయి ఎక్కువ ఇవ్వనందుకు
### రిజెక్ట్ చేశా: సంజీవ్ కపూర్



'ఖానా ఖజానా' టీవీషోతో రెస్టరంట్ స్టైల్ వంటకాలను గృహిణులకు పరిచయం చేశారు చెఫ్ సంజీవ్ కపూర్. నేటికీ 'మాస్టర్ చెఫ్ ఇండియా రియాలిటీ షో'తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఎన్నో ఏళ్లు ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ఆయన తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆఫర్ చేసినదానికన్నా రూపాయి పారితోషికం ఎక్కువ ఇవ్వనందుకు ఆ కార్యక్రమాన్ని రిజెక్ట్ చేసినట్లు తెలిపారు."మాస్టర్ చెఫ్ ఇండియా మొదటి సీజన్‌కు అక్షయ్ కుమార్ జడ్జ్‌గా వ్యవహరించారు. దాని తర్వాత సీజన్ కోసం నిర్వాహకులు నన్ను సంప్రదించారు. అక్షయ్ కంటే ఒక్క రూపాయి ఎక్కువ పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశాను. వాళ్లు అంగీకరించలేదు. ఇది నా గౌరవానికి సంబంధించిన విషయమనిపించింది. వారు నిర్ణయించిన మొత్తానికే నన్ను చేయమన్నారు. దానికి నేను అంగీకరించలేదు. 'నేను రావడం లేదు, ఈ షో చేయను' అని వారికి తేల్చి చెప్పాను""ఆ తర్వాత మూడో సీజన్ సమయానికి నిర్వాహకులు మళ్లీ నా దగ్గరకు వచ్చారు. 'షో సరిగ్గా నడవడం లేదు, మాకు మీ అవసరం ఉంది' అని చెప్పారు. దాంతో నేను మూడో సీజన్‌లో భాగమయ్యాను. నా నిబంధన ప్రకారం అక్షయ్ కుమార్ కంటే ఒక్క రూపాయి ఎక్కువ పారితోషికాన్ని చెల్లించారు. ఎందుకంటే ఆ విషయంలో

## విజయ్‌ను అన్‌ఫాలో చేసిన త్రిష.. నెట్టింట కొత్త చర్చ!



కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది.కొన్నేళ్లుగా విజయ్ ) పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.

## దక్షిణాదిలో మహిళా నటీమణులకు అంతగా ప్రశంసలు ఉండవు: నటి తమన్నా

బాలీవుడ్‌తో పోలిస్తే దక్షిణాది సినిమాల్లో మహిళా నటీమణులకు అంతగా ప్రశంసలు ఉండవని, హీరోలకి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందంటున్నారు నటి తమన్నా. సుమారు రెండు దశాబ్దాలుగా వివిధ భాషల్లో నటిస్తున్న ఆమె..తాజాగా ఓ ఇంటర్వ్యూలో దక్షిణాది, బాలీవుడ్ పరిశ్రమల మధ్య ఉన్న తేడాను వివరించారు."హిందీలో ప్రధానంగా రెండు రకాల నటులుంటారు. నటనకు ప్రాధాన్యమిచ్చే వారు. గ్లామరస్ పాటలకు, డ్యాన్సులకు ఆసక్తి చూపేవారు. హిందీ చిత్ర పరిశ్రమలో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేసేవారే అక్కడ సూపర్‌స్టార్లు అవుతారు. కానీ, సౌత్‌లో కమర్షియల్ సినిమాలకు ఒక నిర్దిష్టమైన ఫార్మాట్ ఉంటుంది. ఇక్కడ పితృస్వామ్య భావజాలం ఎక్కువ. హీరోయిన్లను చూసే విధానం అంత ప్రశంసనీయంగా అనిపించదు. సౌత్‌లోకి అడుగుపెట్టాకే నాకు అక్కడి పరిస్థితి అర్థమైంది. ఇది కేవలం నా వ్యక్తిగత అనుభవం మాత్రమే. ఇతరులకు భిన్నమైన అభిప్రాయాలు ఉండొచ్చు. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలతో పాటు కమర్షియల్ హంగులను సమన్వయం చేసుకున్న నటీమణులే 10 నుంచి 15 ఏళ్ల పాటు కెరీర్‌ను కొనసాగించగలరు" అని విశ్లేషించారు. ఇక, ప్రస్తుతం ఆమె 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. మనీష్ పాల్, సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 ఆగస్టు 26న థియేటర్లలోకి రానుంది. అదే రోజు శ్రద్ధా కపూర్ 'ఈత', యశ్ 'టాక్సిక్' చిత్రాలు కూడా బరిలో ఉండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.




## ఆసక్తికరంగా శ్రద్ధాకపూర్ 'ఈథ'.. టీజర్ చూశారా?




మరాఠీ సంప్రదాయ కళ 'లవానీ'ని అభినయిస్తూ, ఎనలేని అభిమానాన్ని సొంతం చేసుకున్నారు విఠాబాయి భావూ. ఇప్పుడు ఆమె జీవిత కథతో రూపొందిన చిత్రమే 'ఈథ'. శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. 'ఛావా'తో ఘన విజయాన్ని అందుకున్న లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. మరాఠీ సంప్రదాయ వస్త్రధారణలో శ్రద్ధకపూర్ కనిపించారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పెద్ద సినిమాలు 50 రోజుల పిక్నిక్ లాంటివే: మనోజ్ బాజ్‌పేయి



బాలీవుడ్‌లో భిన్నమైన సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు మనోజ్ బాజ్‌పేయి. ఇటీవల కమర్షియల్ సినిమాల కంటే చిన్న బడ్జెట్ సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. పెద్ద బడ్జెట్ సినిమాలను '50 రోజుల పిక్నిక్'గా భావిస్తానని, తన మనసు మాత్రం చిన్న బడ్జెట్ సినిమాలపైనే ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "నా మనసు చిన్న బడ్జెట్ సినిమాలపైనే ఎక్కువగా ఉంటుంది. నా దగ్గరి వాళ్లే ఆశ్చర్యపోయేలా.. ఇతను మనోజ్ బాజ్‌పేయినా అనేలా నటిస్తే ఆ సంతృప్తే వేరు. అందుకోసమే నేను వాస్తవ జీవితానికి దగ్గరగా, మధ్యతరగతి ప్రజల భావోద్వేగాలను, సమస్యలను ప్రతిబింబించే సినిమాలు చేస్తా" అని తెలిపారు. కమర్షియల్ సినిమాలు చేస్తారా అని అడగ్గా.. 'చేయాలని నాకూ అనిపిస్తుంటుంది. కథ బాగుంటే ప్రేక్షకులు ఎలాంటి సినిమాలనైనా ఆదరిస్తారు. భవిష్యత్తులో ఏ సినిమాలు చేస్తానో ఇప్పుడే చెప్పలేను' అని సమాధానమిచ్చారు.

## సమంత దంపతులకు చిరంజీవి శుభాకాంక్షలు



సమంత, రాజ్‌లకు చిరంజీవి దంపతులు సర్‌ప్రైజ్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'మా ఇంటి బంగారం' విజయం సాధించిన నేపథ్యంలో ఆ చిత్రబృందాన్ని చిరంజీవి (Chiranjeevi) అభినందించారు. టీమ్‌ను ఇంటికి పిలిచి సినిమా గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా సమంత దంపతులకు నూతన వస్త్రాలతో పాటు బహుమతిని అందించారు. కాసేపు ఆ జంటతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ ఫొటోలను పంచుకున్న సామ్.. చిరుకు కృతజ్ఞతలు తెలిపారు. "మీరు చూపించిన ఆదరణ, మద్దతుకు ధన్యవాదాలు. మీ ప్రశంసలకు మా చిత్ర బృందం ఎంతో సంతోషిస్తోంది" అని పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు 'మెగా బంగారం మూమెంట్' అనే క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరికొందరు మాత్రం సమంత తల్లి కానున్న నేపథ్యంలో చిరంజీవి దంపతులు సారె పెట్టారని కామెంట్స్ చేస్తున్నారు.

### ప్రత్యేక ఆకర్షణగా ఆ సన్నివేశాలు..

జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలంటూ చిరంజీవి ఈ ఫొటోలు పంచుకున్నారు. "మా ఇంటి బంగారం" చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబ నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ వినోదాత్మకంగా దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో తెరకెక్కించారు. సమంత నటన, ముఖ్యంగా చీరకట్టులో చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇలాంటి వైవిధ్యమైన, మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం' అని చిత్రబృందాన్ని అభినందించారు.సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవీ పిక్చర్స్'పై తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' మంచి ఆదరణ సొంతం చేసుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత వెండితెరపై సమంత ఈ పవర్‌ఫుల్ లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామాతో మెప్పించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లు కొల్లగొడుతున్న వేళ మెగాస్టార్ నుంచి ప్రశంసలు రావడం చిత్రయూనిట్‌లో జోష్ నింపింది. ఇప్పటివరకూ ఈ చిత్రం రూ.50కోట్లకు పైగా వసూలు చేసినట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది.

ESHAGNA
చానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.



WWW.GAYATHRINEWS.COM

# గాయత్రి న్యూస్

TGTEL/26/A3993

ప్రచురణ : తెలంగాణ | గురువారం | 25-06-2026 | సంపుటి : 1 | సంచిక :32 | ఎడిటర్ : యం నాగేశ్వరరావు | పేజీలు : 4 | వెల రు : 2/-


## తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

### సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు





జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. పేజి 2లో ▶

## రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

- కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
- జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
- సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు.



## కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

- పవన్ కళ్యాణ్ లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారు
- అబద్దాలు ఆడడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారింది
- లడ్డూ ప్రసాదం విషయంలో ఘాతుకాలు చేశారు
- విధ్వంసమే విజన్.. ఫేక్ ప్రచారమే విధానం
- ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది కూటమి ప్రభుత్వమే

పత్తికొండ, జూన్ 24 : కన్నార్పకుండా అబద్దాలు ఆడడం, కుల చిచ్చు రాజేసి రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపై ఆయన మాట్లాడారు. పేజి 2లో ▶

## సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

- దుష్ప్రచారాన్ని నమ్మవద్దు
- నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని
- ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేయలేదు
- టీటీడీ భజన మందిరాల నిధులకు నిబంధనలు ఉన్నాయి
- మనోభావాలు దెబ్బతింటే మన్నించమని కోరుతున్నాను




## అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

- సమాజంలో మార్పు కోసమే విద్యాశాఖ ఎంపిక
- సంస్కరణలు పూర్తి, బోధనపైనే టీచర్లు శ్రద్ధ పెట్టాలి
- సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా చెప్పొచ్చు
- వచ్చేనెలలో పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు
- పిల్లలు బాగా చదవకపోతే నాకు మైనస్ మార్కులు




## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి




## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. పేజి 2లో ▶




## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్లు పూర్తి
- డయల్ యువర్ ఎమ్మెల్యే ద్వారా ప్రజలతో మంత్రి సంభాషణ
- డిసెంబర్ నాటికి మరో 4 లక్షల ఇళ్ల నిర్మాణంపై దృష్టి
- నూజివీడు ట్రాఫిక్ సమస్యకు రింగ్ రోడ్డు పరిష్కారం
- ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలను సహించేది లేదు

2లో

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

- కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి



# సంపాదకీయం

## బీజేపీని జయించగల భావజాలమేదీ?

'కాంగ్రెస్ పరాన్నజీవి, ఇతర పార్టీలపై ఆధారపడి అది మనుగడ సాగిస్తోంది. అవసరం తీరిపోగానే వాటిని వదుల్చుకుంటుంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్ది రోజుల క్రితం వ్యాఖ్యానించారు. తమిళనాడులో డీఎంకేను వదిలిపెట్టి సినీనటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ చేతులు కలపడాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారు. అయితే గత కొద్ది రోజులుగా సంభవిస్తోన్న పరిణామాలను చూసిన తర్వాత 2029 ఎన్నికల నాటికి ఇండియా కూటమిలో ఎన్ని పార్టీలు ఉంటాయో, మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్‌లో ఎన్ని పార్టీలు ఉంటాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పలు ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షలో పడ్డాయి. అవి తమ దారి ఏదో తేల్చుకోవల్సివుంది. అయితే అందుకు వాటికి ఎక్కువ సమయం లేదు.

ఈ నేపథ్యంలో.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య ముఖాముఖి పోటీ ఉంటుందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రాంతీయ పార్టీలు చీలిపోవడం, బీజేపీతో అవి చేతులు కలపడం గురించి కాంగ్రెస్ పెద్దగా కలవరపడుతున్నట్లు కనిపించడం లేదు. నిజానికి చాలా ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ రాజకీయ స్థలాన్ని ఆక్రమించినవే. పార్లమెంటు ఉభయ సభల్లో తన సంఖ్యా బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ యుద్ధ ప్రాతిపదికన అమలు పరుస్తున్న వ్యూహాలను కూడా కాంగ్రెస్ అంత తీవ్రంగా పరిగణించడం లేదు. 2029 నాటికి బీజేపీతో ముఖాముఖి తలపడాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు కనపడుతోంది. ముఖ్యంగా దేశంలో యువతను తమవైపు ఎలా సమీకరించాలా అన్న ఆలోచనే కాంగ్రెస్‌లో కనపడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిశ్చితంగా ఒక అజెండా ప్రకారం పనిచేస్తున్నట్లు కనపడదు. కులగణన, సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై నిన్నటి వరకూ దృష్టి సారించిన కాంగ్రెస్ ఇప్పుడు యువతలో పెరుగుతున్న ఆందోళనను గమనించి వారిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. రాజస్థాన్‌లోని కోటలో 'ఛాత్రోంకీ గూంజ్' పేరిట భారీ ర్యాలీని ఏర్పాటు చేసింది. ఆ ర్యాలీలో వేలాది యువతీ యువకులను ఉద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించారు. కాక్రోచ్ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రాబల్యం కూడా యువతను ఆకట్టుకునేందుకై రాహుల్‌గాంధీ దృఢసంకల్పంతో పూనుకోవడానికి కారణం కావచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనేక రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో మహిళలు, యువత, ముఖ్యంగా తొలిసారి నమోదు చేసుకున్న ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపారని అనేక అధ్యయనాలు తెలిపాయి. 2029 నాటికి ఈ పరిస్థితి మారుతుందా? యువతలో, మహిళల్లో కాంగ్రెస్ కోల్పోయిన పట్టు తిరిగి సాధించగలుగుతుందా? ఇది ఆ పార్టీ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైనది.

అయితే లోక్‌సభలో, రాజ్యసభలో సీట్లు పెంచుకోవడానికి, అనేక పార్టీలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలను తేలికగా కొట్టి పారేయడానికి వీలులేదు. ఆరెస్సెస్ నేత ఒకరు చెప్పినదాని ప్రకారం, బీజేపీకి హిందూత్వ అజెండా అత్యంత ప్రధానమైనది. 2029లో మళ్లీ గెలవడమే కాకుండా మరికొన్ని దశాబ్దాలపాటు అధికారంలో ఉన్నప్పుడే ఆ అజెండాను నెరవేర్చుకునేందుకు ఆస్కారం ఉంటుంది.

## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.

## రైతుబంధు విషయంలో మరోసారి దగా

మొదటి పేజీ తరువాయి

రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.

కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలనపై, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలపై ఆయన పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను పక్కనబెట్టేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో స్కామ్‌లు తప్ప స్కీమ్‌లు లేవని విమర్శిస్తూ.. ముఖ్యంగా 'కుసుమ్' పథకంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కొందరు పెద్దల పేర్లు వినపడుతున్నాయని, దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై స్పందిస్తూ.. పీసీసీ చీఫ్ పదవికి ఎసరు పెడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ చేస్తున్న ప్రచారాన్ని జగదీష్ రెడ్డి తిప్పికొట్టారు. నిజానికి మెట్రో విషయంలో బీజేపీ , 'హైబ్రిడ్ కాంగ్రెస్' ఒక్కటయ్యాయనే విషయం స్పష్టంగా తేలిపోయిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీతో జట్టు కట్టారని విమర్శించారు. చంద్రబాబు, మోదీ ఆలోచనల నుండి పుట్టిన ఒక క్రాస్ బ్రీడ్, హైబ్రిడ్ సీఎం ప్రస్తుతం రాష్ట్ర పాలన సాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, జాతీయ బ్యాంకులను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేయబట్టే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఇతర కేంద్ర మంత్రులతో రేవంత్‌కు సమావేశాలు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పీఏ లాగా పని చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలకు ప్రభుత్వం ఎందుకు అంతలా భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడంపై జగదీష్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడైనా తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇందులో కొత్తగా ఆఫీస్ పెట్టడం

## అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం

మొదటి పేజీ తరువాయి

**మోపిదేవి, జూన్ 24:**
సమాజంలో మార్పు తెచ్చేందుకే తాను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నానని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగం దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు భవనాలను ఆయన ప్రారంభించారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు.

**బోధనపైనే శ్రద్ధ**
గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశామని, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, అభ్యసనా ఫలితాల మెరుగుదలపై టీచర్లు దృష్టి పెట్టాలన్నారు. రోజువారీ విధినిర్వహణలో సమస్యలు ఉంటే లీప్ యాప్ ద్వారా నేరుగా తనకు తెలపవచ్చన్నారు. వచ్చేనెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ -- టీచర్ మీటింగ్ లు నిర్వహిస్తామని తెలిపారు.

**భవిష్యత్తు మీపైనే**
విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రి తనకు మంచి మార్కులు వేస్తారని, చదవకపోతే మైనస్ మార్కులు వేస్తారని, తన భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని మంత్రి చమత్కరించారు. దాతల సహకారంతో అద్భుత భవనాలు వచ్చాయని, విద్యార్థులు కష్టపడి చదివి పాస్ పర్సంటేజి పెంచాలన్నారు. త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తామని, వెనుకబడిన పిల్లల కోసం కంటెంట్ వీడియోలు, బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ఇస్తామని తెలిపారు.

**దాతలకు సత్కారం**
పాఠశాల నిర్మాణానికి సహకరించిన భ్రమరాంబిక ప్రాసెసింగ్ కంపెనీ చైర్మన్ కామరాజుగడ్డ బాల వెంకట సత్య ప్రసాద్ తో పాటు పలువురు దాతలను మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ డీకే బాలాజి, ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 24 :**
రాష్ట్రంలో నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ఆయన నూజివీడు నియోజకవర్గ ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల సమస్యలను ఓర్పుగా ఆలకిస్తూ, వాటి పరిష్కారానికి అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.

**గృహ నిర్మాణ ప్రగతి**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల ఇళ్ల దరఖాస్తుల్లో ఇప్పటికే 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలోనే ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

**నూజివీడు అభివృద్ధి**
నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. మామిడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శిస్తూ, ప్రస్తుత లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.

**ప్రశాంత వాతావరణం**
నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మంత్రి హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవుల భర్తీని పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నపాటి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుతామని పేర్కొన్నారు.

## ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం

జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## కులచిచ్చు రాజకీయాలు గొడ్డలి పార్టీ నైజం

మొదటి పేజీ తరువాయి



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గొడ్డలి పార్టీ నేతలు పనిగట్టుకుని కుట్రలు పన్నుతున్నారని, ప్రతి ఘటనకూ కులం రంగు పూసి విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

**దేవాలయాల పవిత్రత**
తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా గత ప్రభుత్వంలోని పాలకమండలి కల్తీ నెయ్యిని వాడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. లడ్డూ ప్రసాదం విషయంలో గత పాలనలో చేసిన ఘాతుకాలు బయటపడ్డాయని, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**ఉద్యోగులకు మేలు**
గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా డీఎస్సీ నియామకాలపై బురద చల్లుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తమ ప్రభుత్వం హామీ ఇవ్వకున్నా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్ కు తీసుకువచ్చిందని, దీనివల్ల ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గొడ్డలి పార్టీ యువకులను చెడు మార్గం పట్టించి రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని విమర్శించారు.

**ప్రాజెక్టుల నిర్మాణం**
రాయలసీమకు ప్రాజెక్టులు తెచ్చి ఫ్యాక్షన్ అంతం చేసింది ప్రజా ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కనీసం ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేయించలేని వారు ఇరిగేషన్ లిఫ్ట్ ల గురించి మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోందని, కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని పేర్కొన్నారు.

## సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూన్ 24 :**


సాయిబాబా ఆలయాల విషయంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి, సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తాను ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**వ్యక్తిగత భక్తి**
తాను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడినని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం పూజా మందిరంలో వివిధ దేవతామూర్తులతో పాటు గురుపీఠంపై కొలువై ఉన్న షిర్డీ సాయిబాబా స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాతే దినచర్యను ప్రారంభిస్తానని చెప్పారు. సాయిబాబా పట్ల తనకు అత్యంత గౌరవం, భక్తి ఉన్నాయని, తన వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే హృదయపూర్వకంగా మన్నించమని కోరారు.

**ప్రభుత్వ విధానం**
రాష్ట్ర ప్రభుత్వం గానీ, దేవాదాయ శాఖ గానీ, తిరుమల తిరుపతి దేవస్థానాలు గానీ ఎవరిపైనా వివక్ష చూపడం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం తమకు లేదన్నారు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉందని, ఆ విశ్వాసాన్ని తాము పూర్తిగా గౌరవిస్తామని తెలిపారు. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్నారు.

**ట్రస్టు నిబంధనలు**
టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5,000 భజన మందిరాలు నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉందని మంత్రి తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం మరియు గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనల ప్రకారమే జరుగుతోందని, సాయిబాబా ఆలయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వకపోవడం అంటే వారిని అవమానించడం కాదని తెలిపారు.

## తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష



అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.

# పొట్లపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిభిరం

ఈకాలం,
హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ సిద్దిపేట మరియు చేర్యాల కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీధర్ మరియు పాలక వర్గం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి టెక్నికల్ అసిస్టెంట్/ఈసీ జె.పర్శరాములు సహకారంతో ఉపాధి హామీ కార్మికులకు మరియు గ్రామ ప్రజలు 132మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు.53మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ కొరకు 10మందిని హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఆపరేషన్ చేసి ఇంటి వద్ద సురక్షితంగా చేర్చుతామని డాక్టర్ తెలిపారు. మిగతా వారికి దశల వారిగా ఆపరేషన్ పూర్తి చేయబడును.ఇట్టి వైద్య శిభిరంలో హాస్పిటల్ సిబ్బంది నవీన్ కుమార్, వంశీ, అజయ్ పాల్గొన్నారు.ఇట్టి కంటి వైద్య శిభిరానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి వైద్య శిభీరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి కృషి చేసిన టెక్నికల్ అసిస్టెంట్/ఈసీ జె.పర్శరాములుగ కి,సహకరించి విజయవంతం చేసిన గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ ,పాలక వర్గ సభ్యులకు మరియు గ్రామ పెద్దలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .




# మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు.

ఈకాలం,




తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించి చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మాదకద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీసే సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు స్నేహితుల ప్రభావం, తప్పుడు ప్రచారం లేదా కుతూహలం కారణంగా మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, రవాణా, నిల్వ, విక్రయం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.

# రిక్షా కాలనీలో రోడ్డు పనులకు భూమిపూజ

ఈకాలం, ఆదిలాబాద్
ఆదిలాబాద్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 42 రిక్షా కాలనీలో నూతన రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ ఛైర్పర్సన్ బండారి అనూష భూమిపూజ చేసి ప్రారంభించారు. గత 12 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డును ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కౌన్సిలర్ స్వాతి మంగేష్ దేవతాడే, కౌన్సిలర్ మహబూబ్, జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో చిన్నారులకు అక్షర శ్రీకారం



ఈకాలం, ఆదిలాబాద్
అంగన్వాడిలో చిన్నారులకు అక్షర శ్రీకారం చుట్టించి బడిబాట పట్టించారు. అక్షరాలు నేర్చుకునే పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఆదిత్య నగర్ వార్డ్ నెంబర్ 12 లో అంగన్వాడీలో చిన్నపిల్లల చేర్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ ఆత్రం సాయి కృష్ణ, అధికారులతో కలిసి ఇంటింటా తిరుగుతూ చిన్నపిల్లలను అంగన్వాడిలో చేర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలందరికీ సాంప్రదాయబద్ధంగా అక్షర శ్రీకారం నిర్వహించి యూనిఫాంలు అందించారు. పిల్లలందరికీ పౌష్టిక ఆహారం అందించడం తో పాటు చదివి నేర్పించి అలనా పాలన చూసుకోవడం జరుగుతుందని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అవునూరి కావేరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యం..

- శిశు మరణాల తగ్గింపుకై హైదరాబాదులో సమీక్ష

ఈకాలం,ఆదిలాబాద్
గిరిజన ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలు, అలాగే సంకల్ప్ ప్రాజెక్టు ద్వారా నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం రిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మరింత మెరుగైన సేవల కోసం అవసరమైన వనరులపై చర్చించారు.ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తు,డీఎంఈ డా.నరేంద్ర కుమార్,ఐటీడీఏ పీఓ మంద మకరంద్,రిమ్స్ డైరెక్టర్ డా. రాథోడ్ జైసింగ్,అదనపు డీఎంహెచ్‌వో డా.మనోహర్,డాక్టర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

- పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ

ఈకాలం,
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- జూన్ - 30 వరకు CITU - ఆధ్వర్యంలో దరఖాస్తులు నమోదు కార్యక్రమం
- జూలై 1న చేనేత జౌళి శాఖ ఆఫీస్ ముందు దరఖాస్తుదారులతో ధర్నా
- జ×ుఖ - పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్

ఈకాలం,
ఈరోజు బి.వై. నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ పరిశ్రమలలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు చేనేత పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా అవసరం ఉంటుంది కానీ చాలామంది కార్మికులకు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన చేనేత పెన్షన్ కు అర్హులై కూడా దరఖాస్తు పెట్టుకోలేక నష్టపోతున్నారని సంబంధిత అధికారులకు , ప్రజాప్రతినిధులకు అర్హులైన కార్మికులందరికీ ప్రభుత్వం చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అనేకసార్లు తెలియజేసినప్పటికీ గుర్తింపు కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు జ×ుఖ - ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పోరాటం ప్రారంభించడం జరుగుతుందని అందులో భాగంగానే జూన్ 24 నుండి జూన్ 30 వరకు సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లోని జ×ుఖ - జిల్లా కార్యాలయంలో అర్హులైన కార్మికులందరితో దరఖాస్తులు నమోదు చేసుకొని జూలై 1 న దరఖాస్తు దారులు అందరితో చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ పరిశ్రమలలోని అన్ని విభాగాలలో పనిచేస్తూ కూడా చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు లేనటువంటి కార్మికులందరూ జూన్ 30 లోపు దరఖాస్తులు నమోదు చేసుకుని జూలై 1న ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని చేనేత జౌళి శాఖ కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే కార్మికులు ఆధార్ కార్డు జిరాక్స్ , (2) ఫోటోలు , పనిచేస్తున్న యజమాని వివరాలు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

**- బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి**
**- ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రస్తుత పాస్ పోర్టు సైజ్ ఫొటో కూడా బీఎల్ఓలకు అందించాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



గాయత్రి న్యూస్

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడించారు.జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది ఇంకా మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు.ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా జూలై 31వ తేదీలోగా అందజేసి.. రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఫారాలు నింపడంలో సహాయం అందించాలని ఆదేశించారు. ఫారాలతో పాటు ఎలాంటి గుర్తింపు కార్డుల జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, గుర్తింపు కార్డు వివరాలు బీ ఎల్ ఓ లకు ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ 31వ తేదీ జూలై రోజున పబ్లిష్ అవుతుందని తెలిపారు.ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు జశీవతీ.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి.. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి.. తమ వివరాలు, ఫారాలు అందించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**- నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించాలి**
**- ఇప్పటివరకు 2984 ఇండ్ల నిర్మాణాలు పూర్తి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష**





గాయత్రి న్యూస్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హౌసింగ్ పీడీ, డీఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,823 ముగ్గు పోశామని, 5,054 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,406 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,091 స్లాబ్ లెవెల్ లో, 2,984 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు.ప్రతి ఎంపీడీఓ రోజూ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, తమ మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి.. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా..ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి తదితరులు పాలొన్నారు.

# భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

గాయత్రి న్యూస్



భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎపటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు, అన్ని మండలాల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డులలో నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారీగా భూ వివరాల ధృవీకరణ తదితర అంశాలను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితర అంశాలను పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండేలా చూడాలని అన్నారు. సమీక్షలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి. కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# జోగాపూర్ వాసికి బ్రెయిన్ స్ట్రోక్.. ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

గాయత్రి న్యూస్



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోని ఐసియు (×జఖ) విభాగంలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా శస్త్రచికిత్సలు, నిరంతర వైద్య సహాయం అందించాల్సి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులు తమ శక్తికి మించి ఖర్చు చేశారు. ఒక సాధారణ కుటుంబం కావడంతో, రాబోయే వైద్య ఖర్చులు మరియు హాస్పిటల్ బిల్లుల భారాన్ని మోయడం వారి వల్ల కావడం లేదు. దాతలు, మానవతావాదులు స్పందించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి, ఒక ప్రాణాన్ని కాపాడాలని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన వారు 9440286864 నెంబర్‌కు ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవ ్ఖుఎ) ద్వారా మొహమ్మద్ నజీర్ పేరిట ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కోరుతున్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ

**- రాజన్న సిరిసిల్లలో 57 టీచర్, 181 ఆయా పోస్టులు ఖాళీ**

గాయత్రి న్యూస్



ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో అత్యధికంగా 70 టీచర్, 352 ఆయా పోస్టులు ఖాళీగా ఉండగా, పెద్దపల్లి జిల్లాలో 56 టీచర్, 252 ఆయా పోస్టులు, కరీంనగర్ జిల్లాలో 56 టీచర్, 230 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు సైతం భారీగా పోస్టులను కేటాయించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 57 అంగన్‌వాడీ టీచర్ పోస్టులతో పాటు, 181 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. స్థానిక నిరుద్యోగ మహిళలకు ఇదొక చక్కని అవకాశంగా మారనుంది. అర్హులైన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# ఓడిపోయిన ఫ్రస్టేషన్లో మతి భ్రమించి మాట్లాడుతున్న మైనంపల్లి

గాయత్రి న్యూస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మట రాజు మైనంపల్లి హనుమంతరావు మల్కాజ్గిరి లో చిత్తుచిత్తుగా..! ఓడిపోయినటువంటి నీవు కేటీఆర్ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావ్.! నీ భాషలో చెప్పాలంటే మల్కాజ్గిరి లో ఒక్క సీటు ఇస్తే నీవు ఐదు సంవత్సరాలు తిరుగుతున్నావు గిది మా అన్న సత్తా. గుర్తుపెట్టుకో..! మల్కాజ్గిరి లో ఎవరు ఎవరి తోలు తీసిరో ప్రజలను అడిగి తెలుసుకో హనుమంతురావు దళితులకు మూడెకరాల భూమి ఉన్న కాడ భూమి ఇచ్చిన ఘనత కెసిఆర్ ది పూటకో పార్టీలు మారే నువ్వు నీతులు మాట్లాడుతున్నావా..! మీ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ ఊసే లేకపోయే దళిత బంద్ జాడే లేకపోయే 6 గ్యారంటీల ముచ్చటనే లేకపోయే ప్రజలను నమ్మించి మోసపూరితమైన మాటలు చెప్పిన మీరు ఇంకా నీతులు చెప్తున్నారా ఇప్పుడు అధికారంలో మీ ప్రభుత్వమే ఉన్నది కదా.! ఫోన్ టాపింగ్ ఆరోపణ..!కాలేశ్వరం ఆరోపణ ఇప్పటివరకు ఏది కూడా నిరూపించలేక పోయినారు కదా అసత్య ప్రచారాలు మానుకో త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారు

***GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SUJATHA NAGAR, BHADRADRI KOTHAGUDEM, TELANGANA - 507120 PRGI Reg No - TGTEL/26/A3993 ..
Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED
SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.